www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 15 జనవరి 2024
5
తూర్పుగోదావరి





కడియంలోని శ్రీ సత్యదేవ నర్సరీలో పూలతో సంక్రాంతి శుభాకాంక్షలు

యథేచ్ఛగా కోడి పందేలు, జూదాలు

- కత్తులు దూసిన కోళ్లు
- హైకోర్టు ఆదేశాలు బేఖాతరు
- అధికార పార్టీ అండదండ
- చేతులు మారిన రూ.కోట్లు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, యంత్రాంగం

అధికార పార్టీ నేతల అండదండలతో పందెం రాయుళు బరి తెగించారు. జిల్లాలోని దాదాపుగా అన్ని మండలాల్లో ఆదివారం మధ్యాహ్నం నుంచి కోడి పందేలు, గుండాట, కొన్ని ప్రాంతాల్లో గుండాట, పేకాట సైతం ప్రారంభం అయ్యాయి. ప్రతి మండలంలోనూ 5 నుంచి 7 చొప్పున సుమారు 100కు పైగా బరులలో కోడి పందేలు నిర్వహించారు. ఈ పందేలలో రూ.కోట్లలో చేతులు మారినట్లు తెలుస్తోంది. నేడు, రేపు రెండ్రోజుల పాటు పందేల నగదు మొత్తం పెద్ద మొత్తంలో పెరుగుతుందని తెలుస్తోంది. అధికార పార్టీ నేతలతో పాటు, పోలీస్‌లకు సైతం ముడుపులు అందినట్లు తెలుస్తోంది. కోడి పందేల నిర్వహణకు ఎటువంటి అనుమతులు ఇవ్వరాదని హైకోర్టు తేల్చి చెప్పిన విషయం విదితమే. ఆచరణలో భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. పండుగ ముందు పది రోజులుగా పోలీసులు విస్తృతంగా పర్యటించి, బరులు ధ్వంసం చేసినప్పటికీ పండుగ రోజున మిన్నకున్నారు.

సాక్షాత్తు హోమ్ మంత్రి తానేటి వనతి ఇలాఖాలో సైతం కోడి పందేలు చర్చనీయాంశమైంది. కొవ్వూరు నియోజకవర్గంలోని కొవ్వూరు, చాగల్లు, తాళ్లపూడి మండలాల్లో 23 బరులలో గుండాట, కోడిపందేలు జోరుగా సాగాయి. అధికార పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ద్వితీయ శ్రేణి నాయకుల కనుసన్నలలో పందేలు నిర్వహించడం సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. తాళ్లపూడి మండలం మలకపల్లిలో బౌన్సర్ల పర్యవేక్షణలో కోడిపందేలు నిర్వహించడం అక్కడి పరిస్థితికి దర్పణం పట్టింది. నిడదవోలు నియోజకవర్గంలో ప్రతి మండలంలోనూ 5 నుంచి 6 చొప్పున సుమారు 15కు పైగా బరులు వెలిశాయి. పోలీసు, రెవెన్యూ అధికారులు శనివారం ధ్వంసం చేసిన సింగవరం, డి.ముప్పవరం, కోరుమామిడి బరులు సైతం తిరిగి ప్రారంభం అయ్యాయి. అనపర్తి నియోజక వర్గంలోనూ ఇదే పరిస్థితి. సుమారు 20 బరులలో కోడి పందేలు, గుండాట ప్రారంభం కావడంతో పాటు అక్కడ పేకాట రాయుళ్ల కోసం ప్రత్యేక స్థావరాలు కేటాయించడం విమర్శలకు దారితీస్తోంది. పోలీసులు మౌఖికంగా అనుమతులు ఇచ్చినట్లు అక్కడి నిర్వాహకులు చెబుతున్నారు.


గోపాలపురంలో కోడిపందేలు

గోపాలపురం, రాజమహేంద్రవరం రూరల్, రాజానగరంలోనూ ప్రతి మండలంలోనూ జోరుగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడిపందేల నిర్వహణకు ఎట్టి పరిస్థితులలో అనుమతులు లేవని జిల్లా ఎస్‌పి జగదీష్ హెచ్చరించిన విషయం విదితమే. పోలీసు అధికారులు పలువురిపై బైండోవర్ కేసులు నమోదు చేయటంతో పాటు కోడి కత్తులు సైతం స్వాధీనం చేసుకున్నారు. అయినప్పటికీ భోగి రోజున పరిస్థితి పూర్తిగా తలకిందులయ్యింది.

చాగల్లు మండలంలో భోగి రోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి ఆరు చోట్ల కోడిపందేలతో పాటు గుండాటలు నిర్వహించారు. చాగల్లు, చిక్కాల, మార్కొండపాడు, ఉన్నగట్ల, బ్రాహ్మణగూడెంలో కోడి పందేలు నిర్వహించారు. **తాళ్లపూడి** మండలంలో మధ్యాహ్నం రెండు గంటల వరకు పందేలు ఏర్పాటు చేయకుండా పోలీసులు అడ్డుకున్నప్పటికీ అనంతరం అధికారులు పక్కకు తప్పుకున్నారు. ప్రతిపక్ష టిడిపి నాయకులు కోడి పందేలు నిర్వహించకుండా అధికారులు అడ్డం కల్పించడంతో కొంతసేపు ఆ ప్రాంతంలో ఆందోళన నెలకొంది. తమకి అనుమతి ఇవ్వకపోతే అధికార పక్షం నిర్వహించే ప్రదేశాల్లో కూడా అనుమతులు ఇవ్వవద్దని టిడిపి నాయకులు అధికారులను డిమాండ్ చేశారు. తాళ్లపూడి, గజ్జరం, పెద్దేవంలో రెండేసి చోట్ల వేగేశ్వరపురం, రావూరుపాడు, మలకపల్లిలో ఒక్కోచోట మొత్తం తొమ్మిది చోట్ల యథేచ్ఛగా కోడిపందేలు, గుండాటలు నిర్వహించారు. మలకపల్లిలో ఏర్పాటు చేసిన బరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ బరి వద్ద కోడిపందాలు చూడ్డానికి వచ్చే ఆటగాళ్లు కూర్చోవటానికి వీలుగా గ్యాలరీలు ఏర్పాటు చేశారు. దీనికి తోడు గొడవలు జరగకుండా చూసేందుకు బౌన్సర్లను కూడా ఏర్పాటు చేసుకున్నారు.


కోడి పందేల వద్ద జనసందోహం


తాళ్లపూడిలో జోరుగా సాగుతున్న గుండాట

అంతటా సంక్రాంతి సందడి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో పల్లెలు, పట్టణాలలో సంక్రాంతి సందడి నెలకొంది. తొలి రోజైన భోగి పండుగ పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఏడాది పొడవునా అనేక పండుగలు ఉన్నప్పటికీ తెలుగు వారి ఇళ్లలో సంక్రాంతి ప్రత్యేకమైంది. పంటలు పొలం నుంచి ఇళ్లకు చేరడం ప్రారంభమయ్యే సమయంలో వచ్చే ఈ పర్వదినాన్ని గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, రైతుకూలీలు, వృత్తులపై ఆధారపడి జీవించేవారంతా పెద్దఎత్తున నిర్వహిస్తుంటారు. కాలక్రమంలో అనేక మార్పులు సంభవించినా సంక్రాంతి పండుగను మాత్రం అన్నివర్గాల ప్రజలు ఘనంగానే జరుపుకుంటున్నారు. మారుతున్న కాలానుగుణంగా ఆభరణాలు, వస్త్ర దుకాణాలు నూతన డిజైన్లు అందుబాటులోకి తేవడంతో పాటు ఆఫర్లు ప్రకటించడంతో కొనుగోలుదారులతో కిటకిట లాడుతున్నాయి. పండుగల నేపథ్యంలో ఉపాధి కోసం, ఉద్యోగ, వ్యాపార రీత్యా పొరుగు ప్రాంతాలకు వెళ్లిన వారు సైతం సంక్రాంతి పండుగ మూడు రోజులు స్వగ్రామాలకు వచ్చి ఉల్లాసంగా గడపడం ఆనవాయితీ. ఈసారి కూడా పొరుగు ప్రాంతాల్లో ఉండే వేలాదిగా జిల్లావాసులు స్వస్థలాలకు చేరారు. ఈ నేపథ్యంలో కొన్ని రోజులుగా జిల్లాలోని బస్ కాంప్లెక్స్‌లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడాయి. భోగి పండుగ రోజైన ఆదివారమూ రద్దీ కొనసాగింది. పలు చోట్ల క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పలుప్రాంతాల్లో రాజకీయ పక్షాల ఆధ్వర్యంలోనూ ఆయా వర్గాలను భాగస్వామ్యం చేస్తూ ఈ తరహా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఊపందుకున్నాయి.


రాజమహేంద్రవరంలో రద్దీగా ఉన్న మెయిన్ బజార్

సంక్రాంతి పండుగ సమయంలో పల్లె, పట్టణం తేడా లేకుండా జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున క్రీడా సాంస్కృతిక పోటీలు జరుగుతున్నాయి. స్థానికంగా ఎక్కడికక్కడ యువకులు, వివిధ ప్రజాసంఘాలు కూడా కలిసి రావడంతో మరింత ఉత్సాహం నెలకొంది. క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్ వంటివి నిర్వహిస్తున్నారు. మరోవైపు మహిళలకు ఉత్సాహాన్నిస్తూ ముగ్గులు, ఇతరత్రా పోటీలు ఏర్పాటు చేస్తుంటారు. ఈ ఏడాది ఎన్నికల సంవత్సరం కావడంతో సంక్రాంతి వేడుకలపై రాజకీయపక్షాల ప్రభావం కనిపిస్తోంది. పలుచోట్ల వివిధ స్థాయిల్లోని రాజకీయ పక్షాల నేతలు వివిధ వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గుల పోటీలకు విలువైన బంగారు బహుమతులు, బైకులు సైతం పంపిణీ చేసిన విషయం విదితమే. అయితే జిల్లాలోని రైతుల ఇళ్లలో మాత్రం సంక్రాంతి వేడుకల ఉత్సాహం అంతగా కనిపించడం లేదు. ఈ ఏడాది అనావృష్టితో ఖరీఫ్, ఖరీఫ్‌వర్షాలతో రబీ దెబ్బతినగా ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని రైతులు పంటలను సాగు చేస్తున్నారు.

కోడి పందేల్లో ఘర్షణతో తీవ్ర ఉద్రిక్తత

ప్రజాశక్తి-గోపాలపురం

సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన కోడిపందేల్లో ఇద్దరు యువకుల మధ్య డబ్బులు విషయంలో ఘర్షణ చోటు చేసుకుని ఆదివారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గోపాలపురం శివార్లలో కోడి పందేల్లో పెద్దగూడెం ఒక కాలనీకి చెందిన ఒక యువకుడు మరో కాలనీకి చెందిన యువకునికి డబ్బులు విషయంలో గొడవ వచ్చింది. ఒక యువకుడు మరొక యువకుడిని చేయి చేసుకుని కింద పడవేసి పక్కనే ఉన్న కోడి కత్తి మెడ మీద పెట్టాడు. దీంతో ఆ సామాజిక వర్గానికి చెందిన సుమారు 50 మంది వచ్చి నేషనల్ హైవేపై రోడ్డుకు అడ్డంగా ఆందోళనకు దిగారు. ఎస్ఐ కె.సతీష్ కుమార్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని గొడవకు కారణమైన యువకుని అదుపులోకి తీసుకున్నారు.

హక్కుల గళంపై నిర్బంధం తగదు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం, చాగల్లు

ప్రజాస్వామ్య దేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజలు తమ హక్కులపై నిరసన గళాన్ని వినిపిస్తే నిర్బంధం తగదని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు విమర్శించారు. రాజమహేంద్రవరంలో ఆదివారం భోగిమంటల్లో రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామ్య వైఖరి దహనం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తమ సొంత ఖాతాల్లో ఉన్న సొమ్ము తమకు తిరిగి ఇవ్వాలని కోరినందుకు బకాయిలను జమ చేయనందుకు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనకు పిలుపు ఇస్తే ఉపాధ్యాయులందరినీ నిర్బంధించడం సరికాదన్నారు. కొన్ని సంస్థలకు, కొన్ని ఉద్యోగ సంఘాలకు స్వేచ్ఛగా అనుమతి ఇస్తున్న ప్రభుత్వం, ప్రత్యేకించి యుటిఎఫ్ పోరాటాలకు సదస్సులకు పర్మిషన్ ఇవ్వడం కోసం యాక్ట్ 30ని సాకుగా చూపడం పట్ల తీవ్ర ఆక్షేపణ తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి.జయకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్, జిల్లా కార్యదర్శులు ఇ.శ్రీమణి, ఎం.శ్రీనివాస్, సిహెచ్.దయానిధి, ఎన్.రవిబాబు, డికెడి.రాజేశ్వరి, కెవిఎస్.ప్రకాశరావు, విజయ్ బాబు, ఎం.మోహన్ రావు, బి.మధు పాల్గొన్నారు


చాగల్లులో ఉపాధ్యాయుల నిరసన

చాగల్లు ప్రభుత్వ అసంబద్ధ విధాన పత్రాలను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి పిట్టా రవివర్మ, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు కలుము సత్యనారాయణ, నెక్కంటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దుర్గేష్ సతీమణి మృతికి సంతాపం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

జనసేన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ సతీమణి ఉషారాణి మృతి పట్ల జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో ఆయన మనో ధైర్యంతో ఉండాలని, ఉషారాణి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఉషారాణి మరణం బాధాకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అన్నారు. ఆమె భౌతికకాయానికి అరుణ్, పార్టీ జిల్లా నాయకులు ఎస్ఎస్.మూర్తి, బి.పవన్, బి.రాజులోవ నివాళులర్పించారు. దుర్గేష్, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లిలో పెడసన గంటి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు ఆదివారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం బ్రాహ్మణ వీధిలో క్రొత్తగా నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దుర్గారావు, సొసైటీ ప్రెసిడెంట్ కవల శ్రీను, గ్రామ ప్రెసిడెంట్ కడిమి వీరకుమారి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు, రేపు ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సంక్రాంతిని పురస్కరించుకుని జనసేన నిడదవోలు కో ఆర్డినేటర్ భోగవల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో మన ఊరు - మన ఆట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు వీరమల్ల బాలాజీ తెలిపారు. మండల కేంద్రం ఉండ్రాజవరంలో సోమవారం, కె.సావరంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

భోగి మంటల్లో ఎస్మా జిఒ ప్రతులు

అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మా చట్టం ప్రతులను, విధుల నుంచి తొలగిస్తామంటూ ఇచ్చిన షోకాజ్ నోటీసులను ఆదివారం భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం జాంపేట వద్ద భోగిమంటల్లో ప్రతులను వేసి తగలబెట్టారు. అనంతరం జాంపేట సెంటర్లో గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బి.పవన్, అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు కె.శారద, జె.సునీత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు స్రవంతి, పద్మ, దేవి, తాయారు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రాజమహేంద్రవరంలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

గోపాలపురం సమ్మె శిబిరాల వద్దనే భోగి మంటలు వేశారు. సిఐటియు మండల అధ్యక్షులు రామలక్ష్మి ఆధ్వర్యంలో వర్కర్లు, ఆయాల కుటుంబ సభ్యులు ధర్నా నిర్వహించారు. భోగి మంటల్లో ప్రతులను దహనం చేశారు.



ఉండ్రాజవరంలో..

చాగల్లు తహశీల్దార్ కార్యాలయం సమ్మె కొనసాగింది. పి.విజయ కుమారి, కె.లక్ష్మి మాట్లాడారు.

దేవరపల్లి సిఐటియు నాయకులు కె.రత్నాజీ మాట్లాడారు. హరిదాసు వేషధారణతో అంగన్‌వాడీలు వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిపి.లక్ష్మి, ఎ.పద్మకామేశ్వరి, కె.దేవి, సావిత్రి, కె.వరలక్ష్మి, ఎస్‌కె.గౌషియా, ఉండవల్లి మంగతాయారు పాల్గొన్నారు


దేవరపల్లిలో హరిదాసు వేషధారణలో నిరసన

కొవ్వూరు రూరల్ సిఐటియు అధ్యక్షుడు ఎం.సుందరబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.పుష్పలత, ఎన్.శాంతికుమారి, సిహెచ్.భవాని, ఎ.భ్రమరాంబ, బి.వసంత, కెసి.లక్ష్మి, బి.ఉష, బి.గౌతమి, వి.శ్రీదేవి, యు.దుర్గ పాల్గొన్నారు.

పెరవలి తహశీల్దారు కార్యాలయం వద్ద ప్రాజెక్టు గౌరవాధ్యక్షుడు జువ్వల రాంబాబు ఆధ్వర్యంలో షోకాజ్ నోటీస్ కాపీలను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ప్రాజెక్ట్ కార్యదర్శి కె.కృష్ణవేణి, బి.నాగవేణి, వి.నిర్మల, కన్యాకుమారి, ఎస్.రాణి, ఎన్.శాంత కుమారి, బి.రామలక్ష్మి, పి.దుర్గా లక్ష్మి పాల్గొన్నారు.

ఉండ్రాజవరం ప్రాజెక్ట్ గౌరవాధ్యక్షుడు జువ్వల రాంబాబు ఆధ్వర్యంలో జిఒ ప్రతులను భోగిమంటల్లో దహనం చేశారు. ఎస్.రంగనాయకమ్మ, వి.లక్ష్మి, కెఎంఎస్.ప్రసన్న కుమారి, రత్నకుమారి, సిహెచ్.జ్యోతి, మహాలక్ష్మి పాల్గొన్నారు.


కొవ్వూరులో..


ఘనంగా కాకులపాటి శ్రీను పుట్టినరోజు

ప్రజాశక్తి-గోపాలపురం

జెడ్‌పిటిసి కాకులపాటి లలిత భర్త శ్రీను పుట్టిన రోజు సందర్భంగా 50 మందికి ఆదివారం చీరలు పంపిణీ చేశారు. భీమోలు గ్రామంలో ఆయన పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంఎల్ఎ తలారి వెంకట్రావు శ్రీనుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.


దుస్తులు పంపిణీ చేస్తున్న జెడ్‌పిటిసి లలిత, శ్రీను

కార్టూ'నిజం'



ప్రజారోగ్య రక్షకులు పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

నగరాల్లో, గ్రామాల్లో చెత్తను తొలగించి శుభ్రపరిచే పారిశుధ్య కార్మికులు ప్రజారోగ్య రక్షకులని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ అన్నారు. ఆదివారం ధవళేశ్వరం జక్కంపూడి కల్యాణ మండపంలో నిర్వహించిన స్వచ్ఛత- బాధ్యత కార్యక్రమంలో మంత్రి వేణు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. కార్మికులతో కలిసి భోగి మంటలను వెలిగించారు. అనంతరం మంత్రి వేణు మాట్లాడుతూ దేశ పరిరక్షణకు సైనికులు ఎంత ముఖ్యమో, గ్రామాల్లో ప్రజారోగ్యాన్ని కాపాడే వీర సైనికులే పారిశుధ్య కార్మికులన్నారు. ప్రజల కోసం నిరంతరం సేవ చేసే పారిశుధ్య కార్మికులకు అండగా 'స్వచ్ఛ భోగి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సిఎం వైఎస్.జగన్ దళారీ వ్యవస్థను రూపుమాపి, ఆశ్రిత పక్షపాతం, అవినీతికి తావు లేకుండా ప్రజా సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తూ దేశానికే ఆదర్శమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీన్ బ్యూటిఫుల్ చైర్మన్ చందన నాగేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జె.సత్యనారాయణ, కడియం ఎంపిడిఒ కె.రత్నకుమారి, రాజమండ్రి రూరల్ తహశీల్దారు పి.చిన్నారావు, స్థానిక నాయకులు గిరిజాల బాబు, అధికారులు పాల్గొన్నారు.


పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న మంత్రి వేణుగోపాల కృష్ణ

రాష్ట్రానికి పట్టిన కీడు పోవాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం, ఉండ్రాజవరం

రాష్ట్రానికి సిఎం వైఎస్.జగన్ కీడు పోయి రాష్ట్రంలో వెలుగు రావాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ సిటీ ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణలు అన్నారు. టిడిపి నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక అప్సరా థియేటర్ సమీపంలోని సోమాలమ్మ ఆలయం వద్ద భోగి పండుగ సందర్భంగా ప్రభుత్వ జిఒలు, వైసిపి మ్యానిఫెస్టో ప్రతులను రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, కుడుపూడి సత్తిబాబు, మజ్జి రాంబాబు తదితరులతో కలిసి మంటల్లో వేసి దహనం చేశారు. భోగి మంటల్లో స్వతహాగా ఇంటిలోని రద్దు, పాత సామాన్లు వేయడం సాంప్రదాయమని, తెలుగుదేశం.... జనసేన పార్టీల దష్టిలో వైసిపి అంటే కీడు రద్దు కాబట్టి ఆ ప్రభుత్వానికి సంబంధించిన చీకటి జిఒలు, ఆ పార్టీకి సంబంధించిన ఫ్యాన్ గుర్తు, 2019 ఎన్నికల మ్యానిఫెస్టో మంటల్లో వేసినట్టు చెప్పారు. వైసిపి మ్యానిఫెస్టో ఒక బూటకమన్నారు. జగన్ పాలనతో ప్రజలంతా విసుగు చెందారని చెప్పారు. వైసిపి తరపున రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే వారంతా రాజకీయ నిరుద్యోగులవుతారని అభివర్ణించారు.

ఉండ్రాజవరం తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు నిడదవోలు మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు స్వగ్రామం వేలివెన్నులో ఆదివారం భోగి సంకల్పం చేపట్టారు. కీడు పోవాలి, ఎపి వెలగాలి అంటూ వైసిపి ప్రభుత్వం జారీ చేసిన అడ్డగోలు జిఒలను భోగిమంటల్లో వేసి తగలబెట్టినట్లు శేషారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.


రాజమమహేంద్రవరంలో ప్రతులు దహనం చేస్తున్న నేతలు

సంప్రదాయ కొలువు..కోనసీమ ప్రభ

- ఎపిలో అతిపెద్దవైన వాకలగరువు, తొండవరం ప్రభలు
- నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన జగ్గన్నతోట ప్రభల తీర్థం



అప్పర కౌశిక దాటుతున్న గంగలకుర్రు అగ్రహారం ప్రభ

ప్రజాశక్తి - అంబాజీపేట

కోనసీమలో సంస్కృతి, సంప్రదాయాల కొలువు కోనసీమలో పైరు పచ్చని తివాచీలంటి వరిచేలు స్వాగతించే కొబ్బరి చెట్ల నడుమ నేలకు దిగొచ్చిన ఇంద్రధనస్సులా ప్రభల తీర్థాలు సాగుతాయి. సంక్రాంతి ప్రభల తీర్థాలకు కోన సీమ ముఖ్య వేదిక అయినప్పటికీ అంబాజీపేట మండలంలో జగ్గన్నతోట, వాకలగరువులో జరిగే ప్రభల తీర్థాలు రాష్ట్ర, జిల్లాల వ్యాప్తంగా ప్రాముఖ్యత సంతరించుకున్నాయి.

జగ్గన్నతోట ప్రభల తీర్థం

అంబాజీపేటలో మొసలపల్లి శివారు జగ్గన్నతోటలో జరిగే ప్రభల తీర్థానికి 400 ఏళ్ల చరిత్ర ఉంది. కోనసీమలో జరిగే ప్రభల ఉత్సవాలలో అతి పెద్దది ఇది. ఒక్కడ ఏకాదశ రుద్రులు లోక కళ్యాణార్థం కొలువు తీరుతాయని ఈ ప్రాంత ప్రజల విశ్వాసం స్థానికంగా ఉన్న భోగేశ్వర స్వామి ఆలయంలోని రాగి శాసనాన్ని బట్టి చరిత్రాత్మక ప్రాముఖ్యత ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఎలాంటి గుడి, గోపురము లేకుండా ఏడు ఎకరాల కొబ్బరితోటలో తీర్థం నిర్వహిస్తారు. ఈ ప్రాంతాన్ని జగ్గన్నతోటగా పిలుస్తారని చరిత్ర ఆధారాలని బట్టి తెలుస్తోంది.

సుందరం.. ఆహ్లాదకరం

మొసలపల్లిలో భోగేశ్వరస్వామి పిలుపు మేరకు గంగలకుర్రు అగ్రహారంలో వీరేశ్వరస్వామి, గంగలకుర్రులో చెన్నమల్లేశ్వర స్వామి ప్రభలు వరి చేల నుంచి అప్పర కౌశిక్ ను దాటుకుంటూ వచ్చే సుందర దృశ్యాలను చూసేందుకే రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా పోటీ పడుతుంటారు. అప్పటికే నారుమడులు నాట్లు వేసిన పంటచేలను తొక్కుకుంటూ ప్రభలను తీసుకొచ్చే దశ్యం మేనకేశ్వర జగ్గన్నతోట అప్పర్ కౌశిక్ దాటుతున్న ప్రభల ఆహ్లాదకరమైనది. మేనకేశ్వర స్వామి(కె.పెదపూడి), వ్యాఘేశ్వర స్వామి (వ్యాఘేశ్వరం), ఆనంద రామేశ్వరస్వామి(ఇరుసుమండ), కాశీ విశ్వేశ్వస్వామి (వక్కలంక), చెన్న మల్లేశ్వరస్వామి(నేదునూరు), రాఘవేశ్వరస్వామి (ముక్కామల), మల్లేశ్వరస్వామి (పాలగుమ్మి), అభినవ వ్యాఘేశ్వర స్వామి (పుల్లేటికుర్రు) గ్రామాల నుంచి ఇలా 11 ప్రభలు కొలువుతీరే తీర్థాన్ని చూసేందుకు తరలి వస్తారు. అన్ని ప్రభల కంటే ముందుగా మొసలపల్లి ప్రభ కొలువుదీరి ఆహ్వానం పలుకుతోంది. సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసే ప్రభలలో వాకలగరువు, తొండవరం ప్రభలు గుర్తింపు పొందాయి. వాకలగరువు రావిచెట్టు సెంటర్‌లో వాకలగరువు 53 అడుగులు, తొండవరం 51, గున్నేపల్లి 32 అడుగుల ఎత్తు ప్రభలు ఉంటాయి.

గత ఏడాది గణతంత్ర వేడుకల్లో

దేశ రాజధాని ఢిల్లీ లో గత ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్‌కు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జగ్గన్నతోట ఏకాదశి రుద్రుల ప్రభల శకటం రాష్ట్రపతి చే ప్రశంసలు అందుకుంది. ఈ ప్రభల తీర్థం తిలకించేందుకు సుదూర ప్రాంతాల్లో ఉన్న ఈ ప్రాంత వాసులు సంక్రాంతి సందర్భంగా స్వగ్రామాలకు చేరుకుని ఆత్మీయ సహచరులతో సమావేశాలు నిర్వహించుకోవడం జరుగుతుంది.

ఆత్మీయత అనురాగాలు ప్రతిబింబిస్తాయి

క్షణం తీరిక లేకుండా బిజీబిజీ జీవితం గడిపే పట్టణ వాసులకు సంక్రాంతి పండగ ఆత్మీయత అనురాగాలు మెరుగుపరుచుకోవడానికి దోహదపడుతుంది.



ఎత్తయిన వాకలగరువు ప్రభ

సంక్రాంతి సంబరాల్లో..

సంక్రాంతి సంబరాలలో రెండు ఎద్దుల బళ్లు, ప్రభలు తీర్థాలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు ఆకర్షణగా నిలుస్తాయి. ప్రభల తీర్థాలు ఆనాటి పల్లె జీవనాన్ని గుర్తుచేస్తాయి.

ప్రభల తీర్థాలకు పటిష్టమైన బందోబస్తు



మొసలపల్లి శివారు జగ్గన్నతోటలో, వాకలగరువుల్లో జరిగే ప్రభల తీర్థాలకు కొత్తపేట డిఎస్‌పి పర్యవేక్షణలో, పి.గన్నవరం సిఐ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశాం. తీర్థాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడకుండా ప్రశాంతంగా ప్రబల ఉత్సవాలు జరుపుకోవాలి.

-ఎ.చైతన్య కుమార్ , ఎస్ఐ, అంబాజీపేట

నేడు ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేటలో నిర్వహించే ప్రభల తీర్థం సందర్భంగా ఈ క్రింది విధంగా ట్రాఫిక్ మళ్లించడమైందని డిఎస్‌పి వెంకటరమణ ఆదివారం ప్రకటనలో తెలిపారు రావులపాలెం మీదుగా వచ్చే వాహనాలు బోడిపాలెం వంతెన నుంచి వాడపాలెం మీదుగా అయినవిల్లి వైపు, అమలాపురం వైపు నుంచి రావులపాలెం వైపు వెళ్లే వాహనాలు పలివెల వంతెన నుంచి గంటి మీదుగా రావులపాలెం వైపు మళ్లించడమైందన్నారు. వాడపాలెం దేవి సెంటర్ నుంచి కొత్తపేట వైపు వాహనాలు నిషేధించడమైందన్నారు. ఎటువంటి వాహనాములు కొత్తపేట ఊర్లోకి అనుమతి లేదు. మంగళవారం నుంచి యథావిధిగా రాకపోకలు జరుగుతాయని ఈవిషయం కొత్తపేట పరిసర ప్రాంత ప్రజలందరికీ తెలియజేయడమెందన్నారు.

గాయాలతో గుర్తు తెలీని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆలమూరు



ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన మతిస్థిమితం లేని, గుర్తు తెలియని వ్యక్తి ఆసుపత్రిలో చికిత్సపొందుతూ పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ మాట్లాడుతూ 216ఎ జాతీయ రహదారిపై చెముడులంక వద్ద ఈ నెల 5న ఒక మతి స్థిమితం లేని వ్యక్తి డివైడర్ దాటుతూ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ఘటనలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. నాటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ వ్యక్తి యొక్క పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందినట్లు తెలిపారు. ఆ వ్యక్తి ఆచూకీ తెలిసినవారు సెల్ నెం.94409 04849కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని ఆయన కోరారు.

పేదలకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-ఆలమూరు



పంపిణీ చేస్తున్న పాపారావు

మండల కేంద్రానికి చెందిన పారిశ్రామిక వేత్త, దాత వంటిపల్లి పాపారావు ఆదివారం సంక్రాంతి వేడుకలలో భాగంగా భోగి సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సంపాదనలో కొంత మేర ఆపన్నుల అవసరాలు తీరుస్తూ తో సంతృప్తి పొందుతున్నానన్నారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



బాలబాలాజీ అన్న దాన ట్రస్ట్ విరాళం ఇచ్చిన దాతకు చిత్ర పటం అందిసున్న ఛైర్మన్

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ శాశ్వత నిత్యాన్నదానట్రస్ట్‌కు ఆదివారం దాతలు విరాళాలు అందజేశారు. రాజమహేంద్రవరం వాసులు జొన్నలగడ్డ వెంకట రామదాసు ఇందుమతిల జాపకార్థం ప్రతీ ఏటా ముక్కోటి ఏ కాదశి రోజున అన్నదానం జరిపించేందుకు వారి కుమారుడు సోమశేఖర్, నాగమణి దంపతులు ఆదివారం అన్న దానట్రస్ట్ కు రూ.1,00,116) విరాళం గా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్ గ్రంది మాధవి తెలిపారు. దాతలకు ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకష్ణ స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

గోదాదేవి కల్యాణం

బాల బాలాజీస్వామి సన్నిధి లో ఆదివారం సంక్రాంతిని పురస్కరించుకొని భోగి మంటలతో, హరిదాసు, ముగ్గులు, ఎడ్ల బండి తో, చెరుకులతో అలంకరణ చేసి పొంగలితో సాంప్రదాయంగా. సాంస్కతిక కార్యక్రమములు, ఏర్పాటుచేశారు. తదుపరి గోదాదేవి రంగనాథస్వామి కల్యాణం యాత్రికులచే కార్యక్రమములోఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకష్ణ మరియు.. ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారిణి గ్రంధి మాధవి పాలుగున్నారు.

ఫోటో. అన్న దాన ట్రస్ట్ విరాళం దాతకు చిత్ర పటం అందిసున్న ఛైర్మన్

నేడు ' స్పందన' కార్యక్రమం రద్దు

ప్రజాశక్తి-అమలాపురం

ఈ నెల 15న మకర సంక్రాంతి పండగ సెలవు దినం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించే జగనన్నకు చెబుదాం ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ కార్యా లయ సిబ్బంది ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని వారు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండల పరిధిలోని పల్లంకుర్రు లో పేకాటలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు ట్రైనీ డిఎస్‌పి ఆధ్వర్యంలో కాట్రేనికోన పోలీసులు శనివారం రాత్రి దాడి చేశారు. 22మంది పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారివద్దనుండి రూ.1,42,810 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగేశ్వరావు తెలిపారు

1100 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - రౌతులపూడి

మండల కేంద్రమైన రౌతులపూడి ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ పి.సునీల్‌కుమార్ పర్యవేక్షణలో ఆదివారం రౌతులపూడిలో చేసిన దాడుల్లో 1100 లీటర్లు నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. నాటు సారాను ఐదుగురు వ్యక్తులు నిల్వ చేసి ఉంచినట్లు వచ్చిన సమాచారంతో దాడి చేసి సారాను స్వాధీనం చేసుకోవడంతోపాటు, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ దాడిల్లో ఎస్ఐ అబ్దుల్ నబి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా భోగి వేడుక

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని పలు గ్రామాల్లో భోగి పండుగ వేడుక ఘనంగా జరిగాయి. ప్రతి వీధిలోను భోగి మంటల వద్ద పిల్లల కేరింతలతో మంటల్లో పిడకల దండలు వేస్తూ ఆనందాన్ని పొందారు. స్థానిక రామన్నకోడు గ్రామంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని నెల రోజులపాటు తెల్లవారు జామున భజనలను చేసిన నిర్వాహకులు ఆదివారం ముగింపు సందర్భంగా వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద ప్రత్యేక భజనలు చేశారు.



భోగి వేడుకల్లో రామన్న కోడు గ్రామస్తులు

100 మంది మహిళలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - కరప

కాకినాడకు చెందిన సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మందికి చీరలు పంపిణీ చేశారు. భోగి పండుగను పురస్కరించుకుని స్థానిక మెరక వీధి రామాలయం వద్ద ఆదివారం కరప గ్రామానికి చెందిన నిరుపేదలకు మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, నక్కా భద్రం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నక్కా సత్యనారాయణ, నక్కా శ్రీను బాబు, పాట్నీడి సూరిబాబు పాల్గొన్నారు.

ఘనంగా ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

డివైఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా, ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వరహాలయ్య పేట, సత్తమ్మ కాలనీ, నువ్వుల గుంట వీధి, సుందరయ్య కాలనీలలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు, బాలికలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ పోటీలను కరక సుబ్బలక్ష్మి, గాడి సత్యవతి, రొంగల సుబ్బలక్ష్మి, నమ్రత, అమృత, పూజిత, వరలక్ష్మి, క్రాంతి కుమార్ తదితరులు పర్యవేక్షించారు.

వైభవంగా గోదా దేవి రంగనాథ కల్యాణం

ప్రజాశక్తి - కాజులూరు

గోధా రంగనాధుల కళ్యాణ మహోత్సవం మండలంలోని కోలంక గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. కేశవ స్వామీ ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు వింజరపు సత్యనారాయణాచార్యులు, సుదర్శనం పవన్ కుమార్ అధ్వర్యంలో వరదా సోమేశ్వర వరుణ్ హన్సిక దంపతులచే నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వరదా శేషారావు మాట్లాడుతూ లోక కళ్యాణర్థం గ్రామ సౌభాగ్యం కొరకు ప్రతీ సంవత్సరం భోగి పండగ రోజున ఈ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటికలపూడి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక రచనలతో విజ్ఞాన సమాజం

ప్రజాశక్తి - కాజులూరు

వైజ్ఞానిక వాస్తవికత రచనలతో విజ్ఞాన సమాజం ఏర్పడుతుందని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ యనమదల మురళీకృష్ణ అన్నారు. మండలంలోని పల్లిపాలెంలో ఆదివారం జరిగిన మధునాపంతుల సూరయ్య శాస్త్రి శతజయంతి ఉత్సవాలలోఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణకు, విజయ వాడకు చెందిన ఆయుర్వేద వైద్యులు రచయిత డాక్టర్ జీవి పూర్ణచంద్‌కు 'ప్రతిభా పురస్కారం' అందజేశారు. దాట్ల దేవదానం రాజు, కిరణ్ మధునాపంతుల, పిఆర్ఎల్ స్వామి, రవిశంకర్ రెడ్డి, గోవిందరెడ్డి తదిత రులకు ఆత్మీయ సత్కారం చేశారు. మధునా పంతుల సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరి గిన సభలో డాక్టర్ మురళీ కృష్ణ మాట్లాడుతూ, సాహిత్యంలో రెండు పాయల్లో ఒకటైన భావుక - కాల్పనిక సాహిత్యంలో వచ్చినంత ఎక్కువగా వైజ్ఞానిక - వాస్తవిక సాహిత్యంలో రచనలు రాకపోవడం పెద్ద లోటు అని అన్నారు. చరిత్ర, సైన్సు, టెక్నాలజీ, మెడికల్ రంగాలలో రచనలు ప్రజల జీవితాలను గుణాత్మకంగా మారుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాచలపతి, మధునా మూర్తి ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.